## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి సూరేపల్లి నంద

## రిట్ పిటిషన్ నెంబరు.1436/2023

**ఉత్తర్వులు:-**

పిటిషన్ దారు తరపు విద్యావంతుడైన న్యాయవాది, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తరపు విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది మరియు రెవెన్యూ తరపున విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది వాదనలను విన్నాము.

**పిటిషన్ దారు అభ్యర్థించిన పరిహారాలు ఈ కింది విధంగా ఉన్నాయి:-**

2. ఒక ఆదేశం (ఆర్డర్), నిర్దేశం (డైరెక్షన్) లేదా అధిక ప్రత్యేకతరంగా ఒక మ్యాండమస్ (పరమాదేశం) రిట్ సరళిలో దాని ద్వారా పిటిషన్ దారు శ్రీమతి ప్రభాత్ విన్న కోటను ఆమె భర్త శ్రీ రామ కృష్ణ విన్న కోట ఆస్తులు, రంగారెడ్డి జిల్లా, సేరిలింగ పల్లి మండలం, నల్లగండ్ల గ్రామంలోని అపర్ణా సైబర్ జోన్ పేరు గల ప్రాజెక్టులో కారు పార్కింగ్ జాగాతో సహ 259 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఉమ్మడి స్థలంతో పాటుగా పూర్తి 57 చదరపు అడుగుల అవిభక్త వాటా భూమి, 1171 చదరపు అడుగుల విస్తీర్ణంలో బ్లాక్ ఏ మరియు బీ లో 8వ అంతస్తులోని ఫ్లాట్ నంబరు.805 అతని సగం వాటా మేరకు మరియు న్యాయోచితత్వం దృష్ట్యా ఇతర చట్టబద్ధమైన ప్రయోజనాల కోసం మరియు పర్యవసానంగా పిటిషన్ దారు తన తరపున మరియు రంగారెడ్డి జిల్లా సేర్లింగం పల్లి మండలం, నల్లగండ్ల గ్రామంలోని అపర్ణా సైబర్ జోన్ పేరు గల ప్రాజెక్టులో కారు పార్కింగ్ జాగాతో సహ 259 చదరపు అడుగుల విస్తీర్ణం

గల ఉమ్మడి స్థలంతో పాటుగా పూర్తి 57 చదరపు అడుగుల అవిభక్త వాటా భూమి, 1171 చదరపు అడుగుల విస్తీర్ణంలో బ్లాక్ ఏ మరియు బిలోని 8వ అంతస్తులో ఫ్లాట్ నంబరు.805 (ఇందులో, ఇక మీదట 'ఆస్తి విషయం'గా పేర్కొనబడుతుంది) ఆస్తిని మూడో పక్షకారుడు/పక్షకారులుకు అనుకూలంగా సమర్పించే విక్రయ దస్తావేజును అంగీకరించి, నమోదు చేయవలసిందిగా 3వ ప్రతివాదిని ఆదేశించాలి.

3. **పిటిషన్ దారు కేసు, సంక్షిప్తంగా, ఈ క్రింది విధంగా ఉంది:-**

ఎ) పిటిషన్ దారు మరియు ఆమె భర్త సమిష్టిగా రంగారెడ్డి జిల్లా, సేర్లింగపల్లి మండలం, నల్లగండ్ల గ్రామంలోని అపర్ణా సైబర్ జోన్ పేరు గల ప్రాజెక్టులోని కారు పార్కింగ్ జాగాతో సహా 259 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఉమ్మడి స్థలంతో పాటుగా పూర్తి 57 చదరపు అడుగుల అవిభక్త వాటా భూమి, 1171 చదరపు అడుగుల విస్తీర్ణంలో బ్లాక్ ఎ మరియు బి లోని 8వ అంతస్తులో ఫ్లాట్ నంబరు.805ను రిజిస్ట్రరయిన విక్రయ దస్తావేజు కింద (దస్తావేజు నంబరు.1354/2015) కొనుగోలు చేశారు.

బి) కోవిడ్ రెండో ఉధృతి సమయంలో పిటిషన్ దారు భర్త అనారోగ్యంతో అపస్మారక స్థితిలోకి, వెళ్లి అచేతనంగా పడిఉన్నాడు. ఈ రోజు వరకు, పిటిషన్ దారు భర్త కోలుకో లేదు. అదే పరిస్థితిలో ఉన్నాడు.

సి) పిటిషన్ దారుకు భర్తను చూసుకునే బాధ్యతతో పాటు పాఠశాలకు వెళ్లే కుమారుడు కూడా ఉన్నాడు. భర్త చికిత్స కోసం వైద్య ఖర్చులు మరియు తను తన కుమారుడి రోజువారీ అవసరాలకు రంగారెడ్డి జిల్లా, సేర్లింగ పల్లి మండలం, నల్లగండ్ల గ్రామంలోని అపర్ణా సైబర్ జోన్ పేరు గల ప్రాజెక్టులో కారు పార్కింగ్ జాగాతో సహా 259 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఉమ్మడి స్థలంతో పాటుగా పూర్తి 57 చదరపు అడుగుల అవిభక్త వాటా భూమి, 1171 చదరపు అడుగుల విస్తీర్ణంలో బ్లాక్ ఎ మరియు బిలోని 8వ అంతస్తులో ఫ్లాట్ నెంబరు.805ను విక్రయించాలను కుంటున్నారు. అయితే, నేటి వరకు, భారత దేశంలో, అపస్మారక స్థితిలోని వ్యక్తి ఆస్తికి సంరక్షకురాలిగా పిటిషన్ దారుని నియమించే ఏర్పాటు లేదు.

డి) ఈ న్యాయస్థానం చట్టపర సంరక్షకంగా (పేరెన్ పాట్రియా)గా వ్యవహరించాలని పిటిషన్ దారు విన్నపం. అపస్మారక స్థితిలో అచేతనంగా పడి ఉన్న పిటిషన్ దారు భర్తకు చట్టపర సంరక్షకురాలిగా తనను నియమించాలని పిటిషన్ దారు అభ్యర్థిస్తున్నారు.

## విమర్శనాత్మకంగా రికార్డును పరిశీలించాం

4. ప్రస్తుత రిట్ పిటిషన్ లోని ప్రధాన అభ్యర్ధనలోని రెండో పంక్తి మరియు తాత్కాలిక ఉపశనమం కోసం అభ్యర్ధించిన విన్నపం రెండు సమరూపంగా ఉండడంతో తను ఆ రెండో పంక్తి కోసం పట్టుబట్టడం లేదని పిటిషన్ దారు తరపున

విద్యావంతుడైన న్యాయవాది విన్నవించారు. ఆ తాత్కాలిక ఉపశమన అభ్యర్ధన ఈ కింది విధంగా ఉంది:-

> " పిటిషన్ దారు తన తరపున తన భర్త వాటాలో సగానికి సంరక్షకురాలిగా, రంగారెడ్డి జిల్లా, సేర్లింగ పల్లి మండలం, నల్లగండ్ల గ్రామంలోని అపర్ణా సైబర్ జోన్ పేరు గల ప్రాజెక్టులో కారు పార్కింగ్ జాగాతో సహా 259 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఉమ్మడి స్థలంతో పాటుగా పూర్తి 57 చదరపు అడుగుల అవిభక్త వాటా భూమి, 1171 చదరపు అడుగుల విస్తీర్ణంలో బ్లాక్ ఎ మరియు బిలోని 8వ అంతస్తులో ఫ్లాట్ నెంబరు.805, మూడో పక్షాకారుడు/పక్ష కారులకు అనుకూలంగా తను సమర్పించిన విక్రయ దస్తావేజును అంగీకరించి రిజిస్ట్రర్ చేయమని దయతో ఈ న్యాయస్థానం 3వ ప్రతివాదిని ఆదేశించాలని అభ్యర్ధన."

5. పిటిషన్ దారుని ప్రధాన అభ్యర్ధనకు సంబంధించినంత వరకు (పైన పేర్కొనబడినది) రికార్డులో పేర్కొన్న వాస్తవాల దృష్ట్యా ఇదే తరహా పరిస్థితులలో కేరళ ఉన్నత న్యాయస్థానం ద్విసభ్య ధర్మాసనం తీర్పు దృష్ట్యా దానిని మంజూరు చేయవల్సి ఉంటుందని ఈ న్యాయస్థానం అభిప్రాయపడింది. డబ్ల్యు.పి.(సి) నంబరు.37062/ 2018 తేది.20-02-2019/1వ పాల్గూన్, 1940 కేసులో కేరళ ఉన్నత న్యాయస్థానం ఈ కింది విధంగా పేర్కొంది:

“35. అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడికి సంరక్షకుని నియమించే ప్రక్రియకు సంబంధించి ఏ శాసనల్లోను నిర్దిష్ట నిబంధన లేనందున, సంబంధిత విషయాన్ని సరైన చట్టం ద్వారా పరిశీలించేటంత వరకు పిటిషన్ దారు తరపున విద్యావంతుడైన న్యాయవాది, విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాది, ఇంకా విద్యావంతుడైన అమికస్ క్యూరీ (న్యాయ పరామర్శకుడు) కూడా సూచించిన ప్రకారం, వివిధ ప్రదేశాల నుండి వివిధ మార్గాలలో ఈ న్యాయస్థానం తరపున సేకరించిన అంశాల ఆధారంగా కొన్ని మార్గదర్శకాలను నిర్ధేషించడం అవసరం. అంత వరకు తాత్కాలిక ప్రాతిపదికన ఈ కింది నిబంధనలు/ మార్గదర్శకాల ఏర్పాటు సముచితమని ఈ న్యాయస్థానం నిర్ణయించింది:

i) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సంరక్షకులుగా ఉండాలని కోరుకునే పిటిషన్ దారులు/ ఆరోగికి సంబంధించిన మరియు ఆరోగికి ఉన్న ఆస్తిపాస్తుల వివరాలు, స్థిరస్తుల వివరాలు వెల్లడించాలి.

ii) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి పరిస్థితిని అంచనా వేయడానికి యధావిధిగా ఖచ్చితమైన అర్హతలున్న నాడీ శాస్త్ర నిపుణుడు కలిగియున్న వైద్య మండలి ద్వారా పరీక్షించబడాలి.

iii) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి నివాసానికి తహశీల్దర్ స్థాయికి తగ్గని రెవెన్యూ అధికారుల ద్వారా ఏక కాలంలో సందర్శించాలి మరియు ఆ వ్యక్తి సన్నిహిత

బంధువుల వివరాలు, వారి ఆర్థిక పరిస్థితులు మరియు ఇతర అంశాలతో సహా సమస్త సంబంధిత వాస్తవాలు ఇంకా గణాంకాల నివేదికను సేకరించాలి.

iv) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సంరక్షకునిగా ఉండాలని కోరుకునే వ్యక్తి దగ్గరి బంధువు (దాంపత్య భాగస్వామి లేదా పిల్లలు) ఇంకా నిర్ణీత సమయంలో చట్ట పరమైన వారసులుగా వర్గీకృత వ్యక్తులందరూ పార్టీ శ్రేణిలో ఉండాలి. తగిన సన్నిహిత బంధువులు లేకపోతే, 'సాంఘిక సంక్షేమ అధికారి' వంటి ప్రభుత్వ అధికారిని అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సంరక్షకునిగా నియమించవచ్చు.

v) సంరక్షకుని నియామకం కొరకు దరఖాస్తు చేసే వ్యక్తి ఆవిధంగా సంరక్షకునిగా నియమింపబడటానికి చట్టబద్ధమైన అర్హత కలిగి ఉండాలి.

vi) పైన పేర్కొన్న విధంగా సంరక్షకుని నియమించడం అనేది అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క నిర్దిష్ట ఆస్తులు మరియు బ్యాంకు ఖాతాలు/అటువంటి ఇతర ఆస్తులతో మాత్రమే సంబంధం కలిగి ఉండాలని నియామక ఉత్తర్వులో పేర్కొనాలి. మరియు ఆవిధంగా నియమించబడిన సంరక్షకుడు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి పట్ల నిరంతరం శ్రేష్టతరమైన హితంతో మెలగాలి.

vii) సంరక్షకునిగా నియమించబడిన వ్యక్తి ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ న్యాయస్థానం రిజిస్ట్రార్ జనరల్ కు నియమిత కాలిక నివేదనలను సమర్పించాలి. ఇందులో సంరక్షకుడు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సంబంధించిన ఆస్తి పాస్తుల

వివరాలతో పాటు అతను/ఆమె సేకరించిన నిధుల వినియోగం మరియు చేసిన ఖర్చుల వివరాలు చూపడంతోపాటు సేకరించిన సమస్త లావాదేవీల వివరాలు నివేదికలో పొందుపర్చాలి;

viii) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులకు సంరక్షకుని నియామకానికి సంబంధించి మరియు ఈ న్యాయస్థానం నియమించిన సంరక్షకుడు దాఖలు చేసిన నివేదికలను భద్ర పరచడానికి రిజిస్ట్రార్ జనరల్ సముచిత ఏర్పాట్లు చేయాలి.

ix) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి సముచిత రీతిలో తాత్కాలికంగా లేదా నిర్దిష్ట కాలానికి లేదా శాశ్వతంగా సంరక్షకుని నియమించడానికి ఈ న్యాయస్థానం పూర్తి స్వేచ్ఛను కలిగి ఉంది.

x) ఏదైనా అధికర దుర్వినియోగం లేదా నిధుల దుర్వినియోగం లేదా అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క చికిత్స కోసం వైద్య ఖర్చులు మరియు ఇతర అవసరాలకు సంబంధించి అవసరమైన పోషణ మరియు సంరక్షణ లేదా చికిత్సకు మరియు ఇతర అవసరాలకు సంబంధించి ఉపశమనం పొడిగించని పక్షంలో ఆ విషయాన్ని తదుపరి పరిశీలకు ఈ న్యాయస్థానం ముందు తిరిగి ప్రారంభించడానికి మరియు రద్దు పరచడానికి, సంరక్షకుడిగా నియమించబడిన సంబంధిత వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవడానికి ఇంకా మరో వ్యక్తిని/ప్రభుత్వాధికారిని డిస్ట్రిక్ ప్రొబేషన్ అధికారితో సమానమైన హోదా గల సాంఘిక సంక్షేమ అధికారిని సంరక్షకునిగా నియమించడానికి తెలియ పర్చవచ్చు.

xi) నేషనల్ ట్రస్ట్ యాక్ట్ లోని సెక్షన్ 15లో పేర్కొన్న విధంగా బాధ్యతలను/ విధులను నెరవేర్చడం మరియు సెక్షన్ 16లో వివరించిన విధంగా ఖాతాలను నిర్వహించడం మరియు సమర్పించడం వంటిది న్యాయస్థానంచే నియమింపబడిన సంరక్షకునికి ఉంటుంది.

xii) ఈ విధంగా నియమించబడిన సంరక్షకుడు, ఆ ప్రాంతంలోని అధికార పరిధి కలిగి ఉన్న సాంఘిక సంక్షేమ అధికారి దృష్టికి తన నియామకాన్ని అలాగే తనను సంరక్షకునిగా అలాగే తనను సంరక్షకునిగా నియమించిన తీర్పు కాపీతో పాటు, ఆ ప్రాంతంలోని అధికార పరిధి కలిగి ఉన్న సాంఘిక సంక్షేమ అధికారి యాదృచ్ఛికంగా అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని సందర్శించడానికి వీలు కల్పిస్తుంది మరియు నివేదిక సమర్పించడానికి, ఒకవేళ అవసరమైన సందర్భంలో, ఈ న్యాయస్థానం తదుపరి చర్య/జోక్యం కోసం సంప్రదించవచ్చు.

xiii) అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి ఆస్తికి సంబంధించిన లావాదేవీలు సంరక్షకుని చేతిలో చట్ట నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితంగా ఉండాలి. నియమింపబడిన సంరక్షకుడు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు లేదా అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి యొక్క ఉత్తమ ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లుగా తేలితే అటువంటి సంరక్షకుడిని తొలగించడానికి బంధావులు లేదా సన్నిహిత మిత్రులెవరైన ఈ న్యాయస్థానానికి దరఖాస్తు చేసుకోవచ్చు.

xiv) నియమించబడిన సంరక్షకుడు, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఈ న్యాయస్థానం అధికార పరిధి నుండి మరొక రాష్ట్రానికి లేదా దేశానికి, మెరుగైన చికిత్స కోసం గాని ఇతరత్రా కారణాల వల్ల గాని బదిలీ చేయాలనుకుంటే అతను/ ఆమె ఈ న్యాయస్థానం నుంచి నిర్దిష్ట అనుమతిని పొందాల్సి ఉంటుంది.

6. ప్రస్తుత కేసు యొక్క పరిస్థితులలో పిటిషన్ దారులను ఆమె భర్త ఆస్తికి సంరక్షకురాలిగా నియమించడం ద్వారా ఆమెకు ఉపశమనం కలిగించడం తక్షనావసరం. విజయ్ రామ చంద్ర సల్గోంకర్ దాఖలు చేసిన కేసులో మైనారిటీ వయసు కానీ వారైన మానసిక రోగులకు సంరక్షకుని నియామకం కోసం నిబంధనలను రూపొందించవలసిందిగా రాష్ట్రానికి ఆదేశించాల్సిందిగా అభ్యర్ధించారు మరియు సదరు పిటిషన్ దారును అతని భార్య శ్రీమతి వీణా సల్గోంకర్ కు మరియు రిట్ పిటిషన్ లో ఎగ్జిబిట్ 'బి' లోని జాబితాలో పేర్కొన్న ఆస్తులను సంరక్షకునిగా ప్రకటించాలని కూడా అభ్యర్ధించారు. గౌరవనీయ న్యాయస్థానంలోని ద్విసభ్య ధర్మాసనం 17-07-2021 తేదీన వెలువరించిన తీర్పులో 17.1, 17.2 మరియు 17.3 పేరాలలోను ఇంకా పేరా 20లోను ఈ క్రింది విధంగా పేర్కొంది:

"17.1 ఆ సందర్భంలో, ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నా లేదా అచేతనంగా పడి ఉన్నా సంబంధిత చట్టాలలో అవగతమైనట్టుగా అటువంటి వ్యక్తిని శారీరక వికలాంగుడు గానో లేదా మానసిక వికలాంగుడు గానో అన్వయించలేము. అటువంటి వ్యక్తిని సంరక్షకునిగా నియామకం కోసం మైనారిటీ వయసు గల వానిగా కూడా పరిగణించడానికిబ లేదు. ఈ పరిస్థితులలో సంరక్షకులు మరియు వార్డుల చట్టం

1890, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం, 2017 మొదలైనవి డబ్ల్యు.పి.637/2021 డి.ఓ.సి. అపస్మారక స్థితిలో ఉన్న లేదా అచేతనంగా పడి ఉన్న వ్యక్తులకు వర్తించలేదు. ఇంకా అపస్మారక స్థితిలో ఉండే రోగులకు లేదా అచేతనంగా ఉండే రోగులకు సంరక్షకుల నియమకానికి సంబంధించి భారత దేశంలో ఎటువంటి చట్టము లేదని కూడా నిర్ధారించారు.

17.2. భారత రాజ్యాంగంలోని 22 హెచ్ అధికరణం కింద రిట్ అధికార పరిధిని వర్తింపజేయడం ద్వారా పిటిషన్ దారుకు మంజూరు చేయగల ఉపశమనం గురించిన కీలకమైన అంశంపై, అపస్మారక స్థితిలో ఉన్నా లేదా అచేతనంగా ఉన్న వ్యక్తికి సంరక్షకుని నియమకానికి సంబంధించి ఉపకరించే చట్టబద్ధ నిబంధన ఏదీ లేదని గమనించబడింది. ఈ న్యాయస్థానం చట్టపర సంరక్ష సిద్ధాంతాన్ని (పెరెన్స్ పాట్రియా) ప్రస్తావిస్తూ విచారణ జరిపింది. తదుపరి ఇలాంటి కేసుల్లో చట్టపర సంరక్షకుని (పెరెన్ పాట్రియా) విధాయంలో సమీప బంధువులు, సన్నిహిత స్నేహితలు మరియు వైద్యుల అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తూ న్యాయస్థానం మాత్రమే తుది నిరనాయమ్ తీసుకోవాల్సి ఉంటుంది.

17.3. ఆ కేసులో పిటిషన్ దారుని విజ్ఞప్తిని అంగీకరిస్తూనే, డబ్ల్యు.పి.నెంబరు 637/2021లో పిటిషన దారు సంరక్షకునిగా ఉండేల చూసేందుకు ఒక రకంగా పిటిషన్ దారు పని తీరును పర్యవేక్షించాలని ఈ న్యాయస్థానం కూడా హెచ్చరికను సూచించింది. అచేతనంగా ఉన్న వ్యక్తి సంరక్షణార్థమై సదరు పర్యవేక్షణ న్యాయ

సేవాధికార సంస్థ చట్టం, 1987 ప్రకారం ఏర్పాటైన మహారాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా నిర్వహించవచ్చునని సూచించింది.

20. ఈ పరిస్థితులలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత, ఈ కింది విధంగా ఆదేశాలు జారీ చేసినట్లయితే, న్యాయధేయం చేకూరుతుందని ఈ న్యాయస్థానం అభిప్రాయ పడుతోంది:-

1. పిటిషన్ దారు శ్రీ విజయ్ రామ చంద్ర సల్గాంమ్ కర్ ను సంరక్షకునిగా పరిగణించబడతారు అమ్మరియు అంగీకరించబడతాయి.

2. అధికారులందరూ ఆవిధమైన అతని హోదాను అంగీకరించి అవని భార్య శ్రీమతి విజయ్ సల్గాంమ్ కర్ యొక్క స్థిర చరాస్తులను పర్య వేక్షించడానికి లేదా నిర్వహించడానికి అనుమతించాలి.

3. మహారాష్ట్ర న్యాయ సేవధికార సంస్థ యొక్క సభ్య కార్యదర్శి తనకు తాను స్వయానా లేదా సదరు సంస్థ నిర్ధిష్ట అధికారి లేదా న్యాయ సలహాదారు ద్వారా లేదా పారా న్యాయోచిత స్వచ్ఛంధ సేవకుడు డబ్ల్యు.పి.నంబరు.367/2021లోని శ్రీమతి వీణా విజయ్ సల్గాంమ్ కర్ కు సంరక్షకునిగా పిటిషన్ దారు కార్యాచరణను పర్యవేక్షించి మహా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు నెల నెలా నివేదికను సమర్పించాలి. ఈ విధంగా రెండు నెలల పాటు కొనసాగించాలి. ఒకవేళ పర్య వేక్షణ కాలాన్ని పొడిగించాల్సిన అవసరముందని భావించిన పక్షంలో లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు మహా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకి చెందిన సభ్య కార్యదర్శి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయంచే స్వేచ్ఛను కలిగి ఉంటారు.

7. అలహాబాద్ ఉన్నత న్యాయస్థానం ద్విసభ్య ధర్మాసనం ఉమా మిట్టల్ అండ్ ఫోర్ అదర్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో 15-06-2020 తేదీన వెలువరించిన తీర్పులో 31, 35, 37 పేరాలలో ఈ కింది విధంగా పేర్కొంది:

"31. ఇదే గాక, పైన పేర్కొనబడిన చర్చల దృష్ట్యా, తీర్పు ముందరి భాగంలో చర్చించబడిన శాసన చట్టాలు ఏవీ కూడా అపస్మారక స్థితిలోని (క్వా) యస్.కె.యం.కు వర్తించదనడంలో ఎలాంటి వివాదం లేదు. అంతే కాకుండా, పిటిషన్ దారులు గత సంవత్సరన్నత కాలంగా తమ ఆర్థిక వనరుల్ని పూర్తిగా వ్యయంచడంతో యస్.కె.యం. చికిత్స వైద్య ఖర్చుల కోసం మరియు కుటుంబ సంక్షేమం కోసం డబ్బు చాలా అవసరం.

35. 1వ పిటిషన్ దారు ఉమా మిట్టల్ ఈ న్యాయస్థానం రిజిస్ట్రార్ జనరల్ బహిరంగ అనుమతితో తప్ప యస్.కె.యం. యొక్క స్థిరాస్తూ లేవీ విక్రయించడం గాని, అన్యాక్రాంతం చేయడం గాని, లేదా తనఖా పెట్టడం గాని చేయకూడదని స్పష్టం చేయబడింది. అయితే ఇది ఏవిధంగానైతే నేమి యస్.కె.యం. స్థిరాస్తులను అప్పటిప్పటికి (ఫంటైె టు టైం) కౌలుకివ్వడానికి మరియు తిరిగి స్వాధీన పర్చుకోవడానికి అడ్డంకిగా మారాదు. 1వ పిటిషన్ దారు సంరక్షకులుగా ఇతర అవసరాలను అమలు పర్చాలి. ఆ నియామకం యస్.కె.యం తనంతట తానుగా వ్యవహారాలను చూసుకోలేనంత వరకు మరియు చట్టానికి అనుగుణంగా ఉపసంహరింప బడేంత వరకు లోబడి ఉంటుందన్న విషయం చెప్పనవసరం లేదు.

36. 1వ పిటిషన్ దారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ న్యాయస్థానం రిజిస్ట్రార్ జనరల్ కు యస్.కె.యం ఆస్తులకు సంబంధించిన లావాదేవీలు తదితర వివరాలతో సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించడమైనది.

37. ముగించే ముందు, అపస్మారక స్థితి (క్యా)లోని వ్యక్తులకు సంరక్షకుల నియమకానికి సంబంధించి సముచిత రీతిలో చట్టం చేసే విషయం పరిశీలించాల్సిందిగా మేము కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలనుకుంటున్నాము. ఎందుకంటే అపస్మారక స్థితిలోను/అచేతను గాను ఉండే వ్యక్తులకు (ఈ తీర్పు)లోని ముందు భాగంలో వివరంగా చర్చించబడింది) ఏ చట్టంలోను నియమకానికి సంబంధించిన చట్టం మైనారిటీ వయసు గల వారికి మరియు ఇతర వైకల్యాలు, ఉన్న వ్యక్తులకు సంరక్షక నియామక చట్టాలు కాకుండా మానసిక వైకల్యం వగైరా".

8. రజనీ హరి ఓం శర్మ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, డబ్ల్యు.పి. (యస్.టి) నంబరు.3883/2020 కేసులో 27-08-2020 తేదీన వెలువరించిన తీర్పులో బొంబాయి ఉన్నత న్యాయస్థానం ద్విసభ్య ధర్మాసనం ఈ కింది విధంగా పేర్కొంది:

"38. పైన తెలిపిన ప్రకారం, బారత రాజ్యాంగంలోని అధికరణం 226 ప్రకారం ఉన్నత న్యాయస్థానం అధికార పరిధిని వినియోగించినపుడు, అది న్యాయ కారణాన్ని మరింతగా పెంచుతుందని ఊహించి నిశ్చయింప దగినదిగా స్పష్టంగా అంచనా వేయవచ్చు. న్యాయాన్ని అందించడం లేదా డిశ్చార్జ్ ఎక్స్ డెబిటో జస్టిషియే ( హక్కు ప్రకారం) అనేది న్యాయస్థానాల ఉనికికి కారణ భూతం (రేజాన్ డెట్రా) లాటిన్

పదబంధం 'ఎక్స్ డెబిటో జస్టిషియే' అంటే న్యాయమైన తీర్పు; తీర్పు అయిన న్యాయం; ఒక ప్రతిపాదన, దాని తిరస్కరణలో అన్యాయం ఇమిడి ఉంటుంది, మరియు, అందువల్ల న్యాయం  హక్కుదారుని గుర్తించి అనుమతిస్తుంది. ఎక్స్ డెబిటో జస్టిషియే (హక్కు ప్రకారం) సిద్ధాంతం సువ్యస్థితమయింది మరియు మరింతగా విపులీకరణ అవసరం లేదు. రాజ్యాంగంలోని 226వ అధికారణానికి అదనంగా ఉన్నత న్యాయస్థానం యొక్క అటువంటి అధికారాన్ని సెక్షన్: 151 వ్యవహారస్మృతి (సి.పి.సి.), 1908 మరియు సెక్షన్ 482 నేరశిక్షాస్మృతి (సి.ఆర్.పి.సి),  1973 ద్వారా గుర్తించ వచ్చు."

9.  చరణ్ లాల్ సాహు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1990 (1) యస్.సి.సి.613) కేసులో సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో సరైన రక్షకుడు లేని వికలాంగులను రక్షించడానికి సార్వభౌమాధికారం యొక్క హక్కు మరియు విధిగా చట్టపర రక్షిత సంరక్షకులు (పేరెన్స్ పాట్రియా) అధికార పరిధిని వివరించింది.

10.  ప్రస్తుత కేసులోని వాస్తవాలు మరియు పరిస్థితులను ఇంకా కేరళ, బొంబాయి మరియు అలహా బాద్ ఈ మూడు ఉన్నత న్యాయస్థానాలలోని ఒకే మాదిరి పరిస్థితులలో (పైన సూచించినది ఇంకా ఉదహరించబడినది) ద్విసభ్య ధర్మాసనం తీర్పులలో స్వీకరించిన దృక్పథం ఇంకా చరణ్ లాల్ సాహు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1990 (1) యస్.సి.సి.613) కేసులో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న అభిప్రాయాన్ని మరియు ' హక్కు ప్రకారం' (ఎక్స్ డెబిటో జస్టిషియే) సిద్ధాంతం పైన

బొంబాయి ఉన్నత న్యాయస్థానం అవలంభించిన దృక్పథం కూడా పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత రిట్ పిటిషన్ ఈ కింది ఆదేశాలతో పరిష్కరించడమైనది:

"1. పిటిషన్ దారు శ్రీమతి ప్రభాత్ విన్న్ కోటను భర్త రామకృష్ణ విన్న కోట సంరక్షకు రాలిగా పరిగణించాలి మరియు అంగీకరించాలి.

2. అధికారులందరూ ఆవిధమైన ఆమె హోదాను అంగీకరించాలి మరియు భర్త శ్రీరామ కృష్ణ విన్న కోట స్థిర చరాస్తులను నిర్వహించ డానికి లేదా నియంత్రించడానికి ఆమెను అనుమతించాలి.

3. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి స్వయంగా లేదా సదరు సంస్థ నియమించబడిన అధికారి ద్వారా లేదా న్యాయ సలహాదారు ద్వారా లేదా పారా న్యాయోచిత స్వచ్ఛంద సేవకుని ద్వారా శ్రీమతి ప్రభావత్ విన్న కోట తన భర్త శ్రీ రామ కృష్ణ విన్న కోట సంరక్షకురాలిగా ఆమె పని తీరును పర్యవేక్షించాలి మరియు నెలవారీ నివేదికను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు రెండు సంవత్సరాల కాలంపాటు సమర్పిస్తుండాలి. ఒకవేళ పర్యవేక్షణ వ్యవధిని పొడిగించాల్సిన అవసరముందని భావించిన పక్షంలో లేదా ఏదైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే స్వేచ్ఛను కలిగి ఉంటారు.

4. పిటిషన్ దారు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు ఈ న్యాయస్థానం రిజిస్ట్రార్ జనరల్ బహిరంగ అనుమతితో తప్ప శ్రీరామ కృష్ణ విన్న కోట స్థిరస్తులను వేటినీ విక్రాయించడం గాని, అన్యాక్రాంతం చేయడం గాని లేదా తనఖా పెట్టడం గాని చేయరాదు.

5. పిటిషన్ దారు శ్రీమతి ప్రభావత్ విన్న కోట ప్రతి ఆరు నెలల కొకసారి శ్రీ రామ కృష్ణ విన్న కోట ఆస్తులకు సంబంధించిన లావా దేవీల వివరాలతో సమగ్ర నివేదికను తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శికి సమర్పించాలని అశేషించడమైనది.

వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది. అయితే ఖర్చుల ఉత్తర్వులు లేవు.

_____________

న్యాయమూర్తి

సూరేపల్లి నంద

తేదీ.09-02-2023.